

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 22 అక్టోబరు 2025 | పేజీలు 8

## డిసిసి అధ్యక్ష పీఠంపై..

# నేతల కన్ను




- తెరపైకి మన్నె జీవన్‌రెడ్డి
- పరిశీలనలో మరో ముగ్గురు పేర్లు
- 14 మంది దరఖాస్తులు
- 25న ఏఐసిసికి నివేదిక
- 30 లోగా కొత్త అధ్యక్షుని నియామకం

**మహబూబ్‌నగర్ బ్యూరో సూర్య :** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం పెద్ద సంఖ్యలో నాయకులు దరఖాస్తులు చేసుకున్నారు. పాతవారికి అవకాశం లేదు అని సమర్థుడైన నాయకునికే పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టం చేసింది. ఆశావహులు ఎంతమంది అయిన కేవలం 6 గురు పేర్లనే అధిష్ఠానానికి పంపిస్తామని ఎన్నికల పరిశీలకుడు నారాయణ స్వామి పేర్కొన్నారు. ఎస్సి, బిసి, మైనార్టీలతో పాటు అగ్రవర్ణ నాయకులు కూడా డిసిసి పదవి కోసం దరఖాస్తు చేసుకు న్నారు. మొత్తం 14 మంది దరఖాస్తులు చేసుకోగా కొంతమంది పేర్లు మాత్రం ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇందులో ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త, కాంగ్రెస్ నేత మన్నె జీవన్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారు. కాంగ్రెస్ పరిశీలనలో డిసిసి అధ్యక్ష స్థానం కోసం మరో ముగ్గురు పేర్లు ఉన్నట్లు సమాచారం. మన్నె జీవన్ రెడ్డితో పాటు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రి, మహిళ కోటాలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భీమకవి వసంత పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా అధిష్ఠానికి దరఖాస్తులు చేసుకొన్నారు. మన్నె జీవన్‌రెడ్డి తన చిన్నాయినతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడంతో డిసిసి పదవిపై మరింత ఉత్కంఠత రేపింది. జీవన్‌రెడ్డి చిన్నయిన యంయస్‌యన్ ఫ్యాక్టరీ అధినేత మన్నె సత్యనారాయణ రెడ్డికి ఇటీవల రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ బిరుదు అందుకు న్నారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెం దిన అనేకమంది సీనియర్, జూనియర్ నాయకులు పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. సంజీవ్ ముదిరాజ్, యన్‌పి వెంకటేష్, జహీర్ అక్తర్, హర్షవర్ధన్‌రెడ్డి, బెక్కరి అనితా రెడ్డి,

మిగతా 2లో









# అమరులకు ఘన నివాళులు

- శాంతి భద్రతల కోసం పోలీసులు అహర్నిశలు కృషి
- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్





**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** విధి నిర్వ హణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళలు పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఘనంగా పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం, నిర్వహించారు. సంస్మరణ దినోత్సవంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. మంగళవారం పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళి అర్పిస్తూ పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, పోలీస్ పెరేడ్ గ్రౌండ్లోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ %౼% శాంతి భద్రతలు స్థిరంగా ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ఫలాలు సమర్ధవంతంగా చేరుతాయని అన్నారు. అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల భద్రత కోసం పనిచేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అమూల్యమని పేర్కొన్నారు. విపత్తులు, పండుగలు,

మిగతా 2లో

# క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**కోస్గి సూర్యన్యూస్:** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24న కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఉచితక్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.మంగళవారం కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కడప్రత్యేక అధికారి వెంకటరెడ్డితో కలిసి సందర్శించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరము నిర్వహణకు కావలసిన ఏర్పాట్లను వైద్యశాఖ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 24 న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులు వస్తారని, శిబిరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్,

మిగతా 2లో

# నేటి నుంచి శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**చిన్నచింతకుంట సూర్య న్యూస్:** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం పేదల తిరుమల తిరుపతి గా దినదినం ప్రసిద్ధి చెందుతున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది ప్రతి ఏటా కార్తీక మాసంలో 40 రోజుల పాటుగా శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి చిన్నచింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో కాంచన గుహలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానము బ్రహ్మోత్సవాలు నేడు బుధవారం 22 నుంచి నవంబరు 7 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ బొంబాయి పూణే మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరుగుతుంది భక్తుల కోసము దేవాదాయ శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులు కూడా సమన్వయంతో బ్రహ్మోత్సవాల అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు నేడు 22 న బుధవారం ఉదయము శ్రీ కురుమూర్తి స్వామి వారి కళ్యాణోత్సవం సాయంత్రం 6: 15 నిమిషాలకు శ్రీదేవి భూదేవి సమేత స్వామివారికి మయూర వాహన సేవ కార్యక్రమం 23న సాయంత్రం 6: 20 నిమిషాలకు హంస వాహన సేవ కార్యక్రమం 24న సాయంత్రం 6 20 నిమిషాలకు శేష వాహన సేవ కార్యక్రమం 25న సాయంత్రం 6 :30 నిమిషాలకు గజవాహన సేవ కార్యక్రమం 26న సాయంత్రం శ్రీ కురుమూర్తి స్వామి వారికి బంగారు ఆభరణాలతో అలంకరణ కార్యక్రమము రాత్రికి 9:00 గంటలకు అశ్వవాహన సేవ కార్యక్రమం 27న రాత్రి 10. గంటలకు హనుమ ద్వాహన సేవా కార్యక్రమం 28న బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం మండల పరిధిలోని చిన్న వడ్డేమాన్ గ్రామంలోని ఉద్దాల కర్మగారము నుంచి ప్రారంభమై అప్పంపల్లి గ్రామ మీదుగా తిరుమలాపూర్ నుంచి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం కు జాతర మైదానం కు చేరుతుంది ఊరేగింపుగా ఉద్దాలు కొండపై నున్న ఉద్దాల మండపం కు చేరుకున్న అనంతరం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారిని రాత్రి 10: 45 నిమిషాలకు గరుడ వాహనంపై స్వామివారిని ఊరేగింపు జరుగుతుంది శ్రీ కురుమూర్తి స్వామి వారికి అలంకరించిన బంగారు ఆభరణాలు నవంబర్ 7 న ఉదయం 9:45 నిమిషాలకు తీయడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి ముగిసిన బ్రహ్మోత్సవాలు ఇంకా 20 రోజుల వరకు కొనసాగుతాయి. నేడు బ్రహ్మోత్సవాల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష సమావేశం మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలోని శ్రీ కురుమూర్తి దేవస్థానం లో బుధవారం ఉదయం 11 గంటలకు వివిధ శాఖల అధికారులతో ముఖ్య సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరుగుతుందని వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్య పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
22 అక్టోబరు 2025

## నేతల కన్ను

(మొదటిపేజీ తరువాయి)

లక్ష్మణ్ యాదవ్, బంగ్ల రవీందర్ రెడ్డి, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, సాయిబాబాతో పాటు మరో ఇద్దరు దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. ఈ పేర్లను సేకరించిన సంస్థగత ఎన్నికల పరిశీలకులు నారాయణస్వామి దరఖాస్తు దారులతో పాటు కాంగ్రెస్ నేతలతో ఈ నెల 22వ తేదీన జూమ్ మీటింగ్ నిర్వహించ నున్నారు. 25వ తేదీన జాబితాను ఫిల్టర్ చేసి అధిష్టానానికి పంపించనున్నారు. ఆ తరువాత ఈ నెలఖరులోగా కొత్త అధ్యక్షుడి నియామకం జరుగుతుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మొత్తం మీద డిసిసి అధ్యక్ష పదవి ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారింది.

## అమరులకు ఘన నివాళులు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు వంటి అన్ని సందర్భాలలో పోలీసులు ముందుండి సేవలు అందిస్తున్నారని, ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను సమర్థవంతంగా ఛేదిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 191 మంది పోలీసులు ప్రాణ త్యాగం చేశారని కలెక్టర్ తెలిపారు. పోలీసుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం ప్రతి సంవత్సరం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు పోలీసు శాఖ ని అభినందించారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయమని, ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ పోలీసులు ముందంజలో ఉంటారని తెలిపారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశ అభివృద్ధికి శాంతి, స్థిరత్వం, సామాజిక సమైక్యత అవసరమని, పోలీసు వ్యవస్థ వాటిని కాపాడేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తోందని అన్నారు.అమరవీరుల త్యాగాలు అమూల్యమని, వారి స్ఫూర్తితో ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ సిఐలు, ఎస్సైలు, పోలీసులు, వారి కుటుంబాలు అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

మహిళలకు పీఏపీస్మెర్, క్లినికల్‌బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్నీ నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. శిబిరానికి ఇద్దరు మహిళా వైద్యులు ఇద్దరు పురుష వైద్యులు (రేడియాలజిస్ట్‌తో సహా) నర్సులు, టెక్నీషియన్లు మరియు హౌస్ కీపింగ్ సిబ్బందితో సహా 13 మంది సహాయక సిబ్బందితో వస్తారన్నారు.క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని,క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని,ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రాష్ట్ర హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ క్రష్ గదిని కలెక్టర్ పరిశీలించారు.వర్కింగ్ ఉమెన్స్ పిల్లల కోసం మోడల్ క్రష్ గదిని ఎంతో సుందరంగా ముస్తాబు చేశారు.అనంతరం కలెక్టర్ కోస్గి పట్టణంలో నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త మల్లికార్జున్,జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ వార్ల విజయకుమార్, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ సర్వేయర్‌గా ఎన్నికైన రమేష్‌ను మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిని మంగళవారం ఊట్కూర్ మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన కురువ రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. రమేష్ గవర్నమెంట్ సర్వేయర్‌గా ఇటీవల ఎన్నికవడంతో మంత్రి శ్రీహరి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేయాలి. గ్రామీణాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అంకితభావంతో ముందుకు సాగితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని తెలిపారు. యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డి. యగ్నేశ్వర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ మాదాసి కురువ సంఘం అధ్యక్షులు అంజప్ప, కొల్లూరు గ్రామానికి చెందిన రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నిధి ఆశ్రమ నిర్వాహణ ప్రశంసనీయం

### -2.17 లక్షల విరాళం అందించిన సెర్బియా దేశస్థులు





**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణ కేంద్రం ఎనుగొండ లోనిసన్నిధి అనాథాశ్రమం నిర్వాహణ ప్రశంసనీయమని సెర్బియా దేశస్థులు మార్కో జావన జోవనోవిక్‌లు కొనియాడారు. ఈ సందర్భంగా వారు కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో చేపట్టిన ఒక ప్రాజెక్టు పూర్తైన సందర్భంగా, స్థానిక ఎనుగొండలోని సన్నిధి అనాథాశ్రమాన్ని, స్థానిక నివాసస్తుడు ఒపినోనటెక్ సంస్థలో విధులు నిర్వహిస్తూ అనేక సార్లు ఆశ్రమానికి విరాళాలను అందజేసిన అరుణ్ తో కలిసి వారు సందర్శించారు. అక్కడి విద్యార్థుల ప్రతిభ పాటవాలు, ఆశ్రమ నిర్వాహణ తీరుకు వారు అబ్బుర పడ్డారు. ఆశ్రమ నిర్వాహణ, మరిన్ని వసతులు, అనాథల సంరక్షణకై 2.17 లక్షల రూపాయలను డాలర్ల రూపంలో సహాయాన్ని అందించి, నిర్వాహకుడు జగపతిరావు ను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి సహాయం అందించిన సెర్బియా దేశస్థులకు జగపతిరావు కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య పూజలు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు ఆధ్యకిష్టాచారి ఆధ్వర్యంలో ఉదయం పంచామృతా భిషేకాలు పుష్పార్చన మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం దేవాలయంలో కార్తీక దీపోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు హాజరై స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు.

## కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా నారాయణపేట డిపో నుండి ఈ నెల 21 నుంచి యాదగిరి గుట్ట ,శ్రీశైలం శైవ క్షేత్రమునకు డీలక్స్ బస్సును ప్రత్యేకంగా నడిపిస్తున్నట్లు నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ బస్సు నారా యణపేట నుండి ఉదయము 5:10 గంటలకు బయలుదేరి శ్రీశైలంనకు 11: 45 నిమిషాలకు చేరునని, అలాగే తిరుగు ప్రయాణం 12:15 గంటలకు బయలుదేరి నారాయణపేటకు రాత్రి 6:45 గంటలకు చేరుకుం టుందని తెలిపారు. అలాగే నారాయ ణపేట నుండి యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రమునకు ఉదయం 8:40 నిమిషాలకు బయలు దేరి యాదగిరిగుట్ట మధ్యా హ్నం 2:15 నిమిషాలకు చేరుననీ తిరిగి అక్కడ నుండి 3:00 గంటలకు బయలుదేరి రాత్రి 8 గంటల 40 నిమిషాలకు నారాయణపేట కు చేరుకుంటుందని తెలిపారు. అలాగే నారాయణపేట నుండి హైదరాబాదుకు రాత్రి 9: 15 గంటలకు చివరి బస్సు ఉండేదని ఇప్పుడు మరొక బస్సు పెంచి ఈబస్సు రాత్రి10:00 గంటలకు బయలుదేరుతుందని వివరించారు. ఈ ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలనీ కోరారు.

## మృతుని కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

### - బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి



**వెల్దండ సూర్యన్యూస్:** మండల కేంద్రానికి చెందిన బిజెపి మాజీ ఉ ప స ర్పం చ్ . శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజి ఆచారి. మంగళవారం మృతుని కుటుంబమ్మతుని. కుటుంబ సభ్యులను పరామర్శించి. ఆ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అదేవిధంగా. పిల్లల చదువులకై. మరో లక్ష. నలభై వేల రూపాయలు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు ఆయన వెంట. బిజెపి తాలూకా ఇన్చార్జ్. యా స్యం శేఖర్ రెడ్డి. సింగిల్ విండో వైస్ చైర్మన్. రాజేందర్ రెడ్డి. బిజెపి నాయకులు. కృష్ణారెడ్డి. మోహన్ రెడ్డి. పిల్లి దేవేందర్. శ్రీశైలం. రవికుమార్. విష్ణు గౌడ్. మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు. పరమేష్ గౌడ్. కొండల్. తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న మంత్రి వాకిటి శ్రీహరి

**ఊట్కూర్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఈరోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఊట్కూర్ మండల కేంద్రంలోని కో-ఆపరేటివ్ సొసైటీ వద్ద వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. తదుపరి కార్యక్రమంగా మంత్రి శ్రీరామ్‌నగర్‌లోని రైతు వేదిక వద్ద కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలకింద 208 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఊట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యిగ్నేశ్వర్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు లబ్ధిదారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మానవత్వం చాటుకున్న మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే రాములు



**మదనపురం సూర్య:** గత రెండు రోజులక్రితం కుక్కను తప్పించ బోయి బైకునుంచి యువకుడు మరణించిన విషయం మరవకముందే మరొకరు కుక్కను తప్పించ బోయి బైక్ పై నుంచి కింద పడిపోయాడు మదనాపురం నుండి కొత్తకోట వైపు వెళ్తున్న సంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన తెలుగు రాములు మదనాపురం పెట్రోల్ బంకు సమీపంలో కుక్కను తప్పించబోయి కింద పడిపోయి తీవ్ర గాయాలకు గురయ్యాడు. అదే సమయానికి అటునుండి వెళ్తున్న మండల కాంగ్రెస్ నాయకులు వడ్డె రాములు తెలుగు రాములను 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి దగ్గరుండి ప్రాణపాయ స్థితిలో ఉన్న రాములును వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించి వైద్యులతో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితోఫోన్ లోమాట్లాడించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

## కాంట్రాక్టు ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి : డిపిఆర్ఓ రషీద్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాలో తెలం గాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్‌కాలేజ్ బాలురు నారాయణపేటలో 01 జూనియర్ లెక్చరర్ బటణి జనరల్‌కేటగిరీలో, మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాలికలు, మక్తల్‌లో 01 - పీఈక్స్ (ఒక మహిళ కేటగిరీలో), మరియు 01 మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలురు, నారాయణపేట పిజిటి - సోషల్ (జనరల్ కేటగిరీలో)-1, పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు అన్ని పోస్టులకు, సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీతో పాటు బి.ఎడ్ తప్పనిసరి. సంబంధిత సబ్జెక్టులో , బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని అభ్యర్థి వయస్సు 21 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలాలన్నారు ఈ పోస్టులు పూర్తిగా తాత్కాలికమైనవని, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తామని అర్హత గల అభ్యర్థులు 28-10-2025లోపు దరఖాస్తును తీసుకోవడం జరుగుతుం దన్నారు. జిల్లా త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ, డెమో ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందనీ డీపీఆర్ఓ రషీద్ ఇక ప్రకటనలో తెలిపారు.

## పంట నమోదులో పాత విధానాన్నే కొనసాగించాలంటున్న రైతులు

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండలంలోని రైతులు పంట నమోదులో పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. మొబైల్‌లో పీఎం కిసాన్ కపాస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పత్తిపంట వివరాలు నమోదు చేయా లని ప్రభుత్వ ఆదేశాలు రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వారు తెలిపారు. రైతులలో చాలామందికి స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో యాప్ ద్వారా పంట వివరాలు నమోదు చేయడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాత పద్ధతిలోనే పంట నమోదును కొనసాగించాలని మంగళవారం ప్రకటనలో రైతులు కోరారు.

## నేడు వెంకన్న రథోత్సవం

### - శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)

**కె.టి దొడ్డి సూర్య న్యూస్:** మండల పరిధిలోని పాగుంట, వెంకటా పురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి పురంధర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్ళ మరుగుదొడ్లు త్రాగునీరు తదితర వసతులు కల్పిస్తు న్నారు. రేపు సాయంత్రం స్వామివారి రథోత్సవం సాయంత్రం ఐదు గంటలకు జరగనుంది. కోరిన కోరికలు తీర్చే వెంకన్న స్వామిగా ఇక్కడున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పేరు ఉంది ముఖ్యంగా కర్ణాటక నుంచి అత్యధికంగా స్వామివారి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా ఎక్కువగా వస్తుంటారు.

# మత్స్యకారుల కోసం రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి : పెబ్బేటి శంకర్



**పెద్దకొత్తపల్లి సూర్య న్యూస్:** తెలంగాణ మత్స్యకారుల మత్స్యకార్మిక సంఘం ఆవిర్భవించి నేటితో 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి. ప్రతిమత్స్య సొసైటీ అకౌంట్‌లో రూ.10 లక్షలు జమ చేయాలి. అని డిమాండ్ చేశారు. అక్టోబర్ 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా జరపనున్నట్లు తెలిపారు. మత్స్యకారుల జీవన భద్రత, ఇన్సూరెన్స్, ఉచిత చేప పిల్లల పంపిణీ, మహిళలకు సొసైటీలు, వాహనాలు, రుణాలు వంటి అంశాల్లో సంఘం నిరంతరంగా పోరాడి విజయాలు సాధించిందని శంకర్ పేర్కొన్నారు. తెలంగాణలో 8లక్షల కుటుంబాలు, దేశవ్యాప్తంగా 3 కోట్ల కుటుంబాలు మత్స్య వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ఈ వృత్తిని నిర్లక్ష్యం చేస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గువ్వలి లక్ష్మయ్య, గడిగోపుల ఎల్లయ్య, ఒప్పేటి శివుడు, అమ్మపెల్లి చిన్నశివుడు, కొండ స్వామి, కె.నిరంజన్, పెబ్బేటి రాముడు, గువ్వల బీరయ్య, గడ్డం శివుడు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా దీపావళి వేడుకలు



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో డీడబ్ల్యూఓ, ప్రజల భాగస్వామ్య సంస్థ (పీబీఎస్)ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బీ.పద్మ, వృద్ధులు, వివిధ రకాల సురబాణాలు, ఇతర టపాసులు పేల్చారు. ధ్వని కాలుష్యం లేని సురబాణాలను, ఇతర టపాసులను కాల్చి వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. అంతకు ముందుదీపావళిని పురస్కరించుకొని వృద్ధులకు దుప్పట్లు, పండ్లను నిర్వాహకులు పీ.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బీ.పద్మలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ సురేష్



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పెద్దొడ్డి, మల్దకల్ నందు మండల ప్రజా పరిషత్, ప్రాథమిక ఎస్సీ పాఠశా లను మంగళవారం మండల విద్యాధికారి జి. సురేష్ సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనను, విద్యార్థుల నైపుణ్యాలను మధ్యాహ్న భోజనంను పరిశీలించి, ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ: ప్రతి విద్యార్థికి రెండు జతల పాఠశాల యూనిఫాములు అందజేయాలని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చే విధంగా టీచర్లు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆధార్ అప్డేట్ చేయాలని విద్యార్థులకు చెందిన వర్క్‌బుక్‌లను కచ్చితంగా కరెక్షన్ చేయాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించవలెనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, నాగరాజు, పద్మజ పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల విద్యాధికారి (ఎంఈఓ) చంద్రశేఖర్ మండల పరిధిలోని పలు ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. అయ్యవారిపల్లి, గువ్వలోనిపల్లి, పిరట్వాన్పల్లి గ్రామాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఆయన విద్యార్థుల హాజరు శాతం, నైపుణ్య సామర్థ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను, శానిటేషన్ సదుపాయాలను కూడా పరిశీలించిన ఎంఈఓ, విద్యార్థుల చదువుపై మరింత శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల నిర్వహణలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.

# పోలీసుల సేవలు మరువలేనివి : జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్





**గద్వాల్ ప్రతినిధి సూర్యా న్యూస్:** విధి నిర్వహణలో భాగంగా సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు, నిరంతరం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసులు చేస్తున్న సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గద్వాల పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడుతో కలిసికలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మనదేశంలోని లడక్, సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన చైనా సైనికుల ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు 1959 అక్టోబర్ 21న పంజాబ్ కు చెందిన డిఎస్పి కరం సింగ్ నేతృత్వంలోనే మన బలగాలు పోరాటం చేయగా పదిమంది జవాన్లు వీర మరణం పొందారన్నారు. వీరి త్యాగాలతో పాటు విధి నిర్వహణలో ఏటా కేంద్ర, రాష్ట్రాలకు చెందిన వివిధ పోలీస్ బలగాల వీర మరణాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. వ్యక్తిగత జీవితం కన్నా సమాజ శ్రేయస్సు పరమావధిగా భావిస్తూ నిత్యం ప్రజా సేవలో మమేకమయ్యే పోలీసులు ఉన్నందునే మనమంతా ప్రశాంతంగా జీవించ గలుగుతున్నా మన్నారు. పండుగలు, ఇతర సెలవు రోజుల్లోనూ విధి నిర్వహనే కర్తవ్యం గా శ్రమించే పోలీసులు మనకెంతో గర్వకారణం అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా అసాంఘిక శక్తులతో ఎదురొడ్డి పోరాడే క్రమంలో ఎంతోమంది పోలీసుల ప్రాణ త్యాగాల వలన మన సమాజం స్వేచ్ఛ వాయువులు పీలుస్తోందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయం నుంచి ఇప్పటిదాకా దేశంలో 45 వేల మందికి పైగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీసులు విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసినట్లు పేర్కొన్నారు. మన రాష్ట్రంలోనూ పలువురు ఎస్పీలు, వివిధ హోదాల్లో పనిచేసిన పోలీస్ అధికారులు తీవ్రవాదుల, అసాంఘిక శక్తులతో పోరాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. వీరందరికీ జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణాలు కోల్పోయిన 191 మంది వివిధ బలగాల పోలీసుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. అనంతరం పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు పుష్పగుచ్చాలు ఉంచి పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు డాగ్స్, భరోసా కేంద్రాల సేవలు, బీడీ టీం, ఆయుధ ప్రదర్శనలు, పోలీస్ కళాబృందాలు, మొబైల్ ఫోరెన్సిక్ వాహనాల పనితీరుపై ఏర్పాటుచేసిన ప్రదర్శనలను ముఖ్య అతిథులు, విద్యార్థులు తిలకించారు. ఇటీవల నిజాంబాద్ జిల్లాలో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి అలంపూర్ ప్రాంతానికి చెందిన తిమ్మప్ప అనే వ్యక్తి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, చెక్కును కలెక్టర్ బి.ఎం.సంతోష్‌కు అందజేశారు. నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు పోలీసులు, పౌరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య, సిఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి మాటున విధ్వంసం. మబ్బుగుట్టలు మాయం: సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లాలో అభివృద్ధి మాటున మబ్బు గుట్టను మాయం చేస్తున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి లో పీర్ల గుట్ట వెనకాల మబ్బు గుట్టలను మట్టి బకాసురులు మొత్తానికి.. మొత్తం దోచుకెళ్లారు, గత సంవత్సర కాలంగా పలు పత్రికలు వార్తలు రాస్తున్నా, ప్రజా సంఘాలు ఫిర్యాదు చేసినా... దున్నపోతుల మీద వర్షం పడ్డట్లు సంబంధిత అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదు, సరి కదా అభివృద్ధి కోసం అంటూ నీతులు వల్లిస్తున్నారు తప్ప... నీలువరించడం లేదు. మైనింగ్ ఏ.డి దాని రాయల్టీ ఎక్కడ కట్టారు ఎంత కట్టారో ప్రజలకు వివరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈరోజు కొందరు ప్రజలు తమ కాలనీలో వర్షంతో మట్టి రోడ్లు కొట్టుకుపోయాయి మట్టి కావాలి అని, రాయల్టీ ఎంత కట్టాలో చెప్పాలి అని అడిగితే రూల్స్ ఒప్పుకోవు అన్నారు. మరి దోపిడీ అయితుంది కదా అని మైనింగ్ డీ.డిని అడిగితే, రెవెన్యూ శాఖ పైకి నెపం నెట్టి ఫోన్ పెట్టేశారు. దీన్నిబట్టి లోలోపల లంచాలు తింటూ గుట్టలు మాయం చేస్తున్నారు తప్పితే, ప్రభుత్వ ఆదాయానికి మాత్రం గండి కొడుతున్నారు. లంచాలతో పాటు నెలకు టాంచన్‌గా జీతాలు తీసుకుంటున్నారు తప్ప ఎవ్వరూ ఏ పని సక్రమంగా చేయడం లేదని తెలుస్తుంది. ఇందులో ఎమ్మార్వోని పోలీసులను బాధ్యులను చేసి మాట్లాడుతున్న డిడి. వారే సమాధానం చెప్పాలి.

# డీఎస్పీగా ఎంపికైన సబిరెడ్డి సుదీప్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఎస్పీ



**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన గ్రూప్-1 విజేత సబిరెడ్డి సుదీప్ రెడ్డి ఇటీవల వెలువడిన ఫలితాల్లో డీఎస్పీ హోదాకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సుదీప్ రెడ్డి గారు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్. గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ గారు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీసు సేవ ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే సదవకాశం. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, క్రమశిక్షణతో, సేవాభావంతో ప్రజలకు సేవ చేయడం ద్వారానే నిజమైన గౌరవం లభిస్తుంది. పోలీసు అధికారిగా మీరు రాబోయే కాలంలో ప్రజలలో విశ్వాసాన్ని నెలకొల్పి, శాఖకు గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నాను. అలాగే యువత కష్టపడి సాధించిన విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మనం చేసే ప్రతి నిర్ణయం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తుంది కాబట్టి, బాధ్యతతో పని చేయాలి. మీ విజయాలు మరిన్ని యువతకు ప్రేరణగా నిలవాలని భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, పోలీసు సిబ్బంది, మరియు సబిరెడ్డి సుదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయంలో అమావాస్య పూజలు



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో గజేంద్రమోక్షం హరికథ కాలాక్షేపం ను భాగవతార్ హెచ్‌ఎం సుధాకర్ ఆలపించగా తబలా బండలయ్య సహకారం అందించారు. గతంలో హరికథ వినడానికి సుదీర్ ప్రాంతాల నుండి వచ్చేవారని కాలక్రమేణ హరికథకు ఆదరణ తగ్గిందన్నారు. ప్రతి అమావాస్య రోజున శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రంలో హరికథ గానం ఉంటుందని సుధాకర్ తెలిపారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు గద్వాల కాకతీయ టెక్నో స్కూల్ వారు అన్నదానం చేశారు. రాత్రి సమయంలో భక్తులకు భజన పరులకు శివ శివాని హై స్కూల్ శాంతినగర్ వారు అన్నదానం నిర్వహించారు.

## ఆదిచింతల ముని రంగస్వామి నాటక ప్రదర్శన



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మా మిళ్ళపల్లి గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా ఆది చింతల ముని రంగస్వామి నాటక ప్రదర్శన మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. దాసరి వెంకటేష్ పంతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ నాటక ప్రదర్శన గ్రామ ప్రజలను మంత్ర ముగ్ధులను చేసింది. గ్రామంలోని యువకులు, కళాకారులు సమిష్టిగా నాటకంలో పాల్గొని సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై నాటకాన్ని తిలకించారు. సాంప్రదాయ విలువలను, భక్తి భావాన్ని ప్రతిబింబించిన ఈ నాటక ప్రదర్శనకు ప్రేక్షకులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. చివరిదినం నాటక బృందానికి గ్రామ పెద్దలు సన్మానం నిర్వహించి, వారిని అభినందించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా తరపున ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక

### - వర్షం వ్యక్తం చేసిన ప్రధాన ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్




**ధన్వాడ సూర్య న్యూస్ :** దన్వాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 69 వ ఎస్ జి ఫ్ అండర్ 19 బాలబాలికల రెజ్లింగ్ జట్ల ఎంపిక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడ కు చెందిన చరణ్ కుమార్ (8 వ తరగతి) నెల 21 నుంచి 23 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి మహబూబ్ నగర్ తరపున ఎంపిక అవ్వడం జరిగింది. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి కి ఎంపికవ్వడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్ మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, చరణ్ ను అభినందించి, సన్మానించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనిపించి జాతీయస్థాయి కి వెళ్లాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని ప్రోత్సహించారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి : విద్యార్థుల ఆవేదన

**ధన్వాడ సూర్యన్యూస్:** మండలంలోని మంత్రోనిపల్లి, గునుముక్ల గ్రామాల మీద మరికాల్‌కు గతంలో ఉన్నఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని తొలగించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సు లేక పాఠశాలలకు కాలినడక వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే అధికారులు స్పందించి బస్సు సౌకర్యాన్ని పునర్దించాలని గ్రామస్థులు, విద్యార్థులు, స్థానిక ఎమ్మెల్యేని మరియు డిపో మేనేజర్ ని కోరుచున్నారు.

## రైతులకు కపాస్ కిసాన్ పై అవగాహన





**ధన్వాడ సూర్యన్యూస్:** ధన్వాడ మండలంలో ధన్వాడ, గున్ముక్ల, కొండాపూర్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా రైతులకు కపాస్ కిసాన్ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఫోన్ నెంబర్ అప్డేషన్ గురించి చెప్పడం జరిగింది. పత్తి పంట వేసిన ప్రతి రైతు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. పత్తి రైతులు వారి ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నెంబర్ ను సంబంధిత ఏఈఓ ని సంప్రదించి సరిచూసుకోవాలి, రైతు యొక్క మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే యాప్ లో ఓటిపి రాదు, కావున రైతులు మీ మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేయించుకోవాలి. పత్తి రైతులు సీసీఐ ద్వారా పత్తిని మిల్లుల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు సైమన్, రాజు, భరద్వాజ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ముస్లిం మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 39వ ఉర్సట షరీఫ్ ఉత్సవం "హజ్రత్ షేఖ్ అలీషా చిస్తి-అల్-ఖాధ్రి మీర్ జాయి సుల్తనీ అసది హారుని మదని రెహ్మతుల్ల అల్తట (షేఖ్ అలీషా తాతయ్య)ఉర్సు ఉత్సవంలో సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి చాదర్ తలపై మోస్తూ వచ్చి దర్గా లోపల సమర్పించారు అనంత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఇలాంటి ఉర్సు ఉత్సవాలు గ్రామదేవతల పండుగలు ప్రజల ఐక్యతను చాటి చెబుతాయన్నారు. పల్లెల్లో సర్వమత సమ్మేళనంగా అందరూ అన్ని పండుగలను జరుపుకుంటారని ఈ విధమైన పండగల ద్వారా కొత్తవ్యక్తుల మధ్యసైతం స్నేహబంధం ఏర్పడుతుందన్నారు. అనంతరం భక్తులకు ఆయన అన్న ప్రసాదాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, యాపర్ల రాంరెడ్డి, యుగేందర్ రెడ్డి, గుమ్మడం వెంకట్రాంరెడ్డి మైనార్టీ నాయకులు షకీల్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మత పెద్దలు,పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభల జయప్రదానికి కార్మికుల కదలి రావాలి సీఐటీయూ



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో నేడు జరగబోయే హమాలీ కార్మికుల జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగ ఉన్న హమాలీలు అధిక సంఖ్యలో హాజరై మహాసభలు జయప్రదం చేయాలని ధరూరు మండల హమాలీ కార్మికుల సంఘం అధ్యక్షులు దేవదాసు హమాలీ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం ధరూరు మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం ముందు మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) జిల్లా మూడవ మహాసభలు జిల్లా కేంద్రం, నల్లకుంట లోని వాల్మీకి కమ్యూనిటీ హాల్లో జరగనున్నాయని అన్నారు. మహాసభలలో హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు,వాటి కార్యాచరణ,హమాలీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు, భవిష్యత్తు పోరాటాలు తదితర అనేక అంశాలు ఈ మహాసభలలో చర్చించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజలకు అన్ని రకాలుగా సహకారం అందిస్తూ దేశ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రభుత్వాలు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. జీవించి ఉన్నంతకాలం పనిచేసిన హమాలీలకు కనీసం పింఛన్ సౌకర్యం కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు అడ్డాలు ఏర్పాటు చేయకుండా, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా కార్మికులను కేవలం వ్యక్తి చాకిరి చేసే సాధనాలుగా భావిస్తున్న ప్రభుత్వాలకు పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు. మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలు సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమాలకు కర్తవ్యాలను రూపొందించుకుంటామని తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు హాజరయ్యే మహాసభలకు మండలంలో ఉన్న రైస్ మిల్, గ్రామీణ హమాలీలు అందరూ ఈ మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు హమాలీ నరసింహులు,రాముడు, ముఖన్న,తిమ్మప్ప, ఆంజనేయులు, గోవిందు, అంజిలాజర్, సీతారాములు, డ్రైవర్ పాంటన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి రఘునందన్ చారికి సన్మానం



**జడ్చర్ల రూరల్, సూర్యన్యూస్:** బీసీజాగృతిసేన రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన పోలేపల్లి రఘు నందన్ చారికి శాలువా కప్పి బిసి జాగృతి సేన మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం చేశారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 18 తేదీన రాష్ట్ర బంద్ విజయవంతం వెనక, ప్రజా సంఘాలు,కుల సంఘాలు ,బి ఆర్ ఎస్, బీజేపీ, సిపిఐ, సిపిఐ ఎం పార్టీల నాయకులతోపాటు, ఎలక్ట్రానిక్. మీడియా, ప్రింట్ మీడియా పాత్రికేయుల సమిష్టి కృషి ఉందని అన్నారు. వారం రోజుల్లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటుపై సమావేశం ఉంటుందని కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలుకై నిరంతర పోరాటం చేస్తామని తెలిపారు. బీసీ జాగృతి సేన రాష్ట్ర కార్యదర్శి చింతో జ్ రఘునందన్ చారి మాట్లాడుతూ బీసీ దళపతి ఆర్ కృష్ణ య్య బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు, నాకు అప్పకగించిన బాధ్యత కు న్యాయం చేయడానికి నా వంతుగా కృషి చేస్తానని, జడ్చర్ల నియోజకవర్గం లో డిశంబర్ నెలలో బీసీ గర్జన కార్యక్రమం నిర్వహిస్థామని తెలిపారు, ఈ కార్యక్రమం లో నడిమింటి శ్రీనివాస్, తెలుగు సత్యయ్య, బీసీ జాగృతి సేన జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్,బీసీ జాగృతి సేన నియోజకవర్గం అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల అధ్యక్షులు గౌడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, రైతు సంఘము జిల్లా అధ్యక్షులు గోపాల్వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్,జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, శివ శంకర్, మండల కార్యద ర్శులు సురభి రఘు, చెన్నయ్య,శేఖర్ ముదిరాజ్, కరాటే మాస్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ కలిగిన ఉప్పు వాడాలి

### - జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్కే సిద్ధప్ప



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** అందరూ అయోడిన్ కలిగిన ఉప్పు వాడాలి జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్కే సిద్ధప్ప తెలిపారు. గ్లోబల్ డెఫిషియన్సీ అయోడిన్ డిజార్డర్స్ ప్రివెన్షన్ డే. అక్టోబర్ 21. సందర్భంగా జిల్లా సమీక్ష సమావేశం నందు ఎం ఎల్ హెచ్ పి సిబ్బందికి సూచించారు. పాల్గొన్న జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు జిల్లా వైద్య సిబ్బంది. జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు.ఎం ఎల్ హెచ్ పి సిబ్బందికి. గ్లోబల్ డెఫిషియన్సీ అయోడిన్ డిజార్డర్స్ ప్రివెన్షన్ డే. అక్టోబర్ 21. సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప మాట్లాడుతూ. అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలు గ్రామాలలో అందరికీ వివరించాలని అయోడిన్ ఉప్పు వాడడం వలన లాభాలు తెలుపాలని సూచించారు. వాడకపోయినచో గొయిటర్ (మెడ ఉబ్బరం) మానసిక మందగమనము (బుద్ధి తగ్గిపోవడం) బలహీనత, అలసట గర్భిణీ స్త్రీలలో మృతశిశువు జననం లేదా పిల్లల్లో వికలాంగత అయోడిన్. కలిగి ఉంటారని తెలిపారు. మరియు వాడడం వలన ప్రయోజనాలు తెలుపుతూ మెదడు అభివృద్ధికి అవసరమని శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని రోగనిరోధక శక్తిని పెంచుతుందని గర్భిణీ స్త్రీలు మరియు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతుందని ప్రజలకు అందరికీ విస్తృతంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా జాగ్రత్తలు కూడా తెలిపారు. 1. ఎప్పుడూ అయోడిన్ కలిగిన ప్యాక్ ఉప్పు (15 పి పి ఎం ) మాత్రమే వాడండి. 2. ఉప్పు ప్యాకెట్‌పై "ఇఒడిజడ్ సాల్ట్ " అని ఉన్నదో చూడండి. 3. ఉప్పును కప్పి పెట్టండి %-% తడి లేదా సూర్యరశ్మిలో ఉంచకండి. 4. వంట చివరిలో ఉప్పు వేయడం ద్వారా అయోడిన్ నిల్వ ఉంటుంది. ఇట్టి సమీక్ష సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్ మై, డాక్టర్ ప్రసూన రాణి, డాక్టర్ జి రాజు, డాక్టర్ రిజ్వానా తనివిర్, డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, ఇన్సిడి జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్ శ్యాం సుందర్, డిడిఎమ్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ బిల్డర్ కార్యాలయంలో సోమవారం రాత్రి జరిగిన దీపావళి, శ్రీలక్ష్మీ పూజలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,జిల్లా బిజెపి కోశాధికారి సిద్ధి వెంకట్రాములు,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతూ దీపావళిని చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకుంటారని అన్నారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని లక్ష్మీ దేవి కటాక్షం ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ సిద్ధి అర్చన,సిద్ధి అభిరామ్ వారిని శాలువాతో సన్మానించారు.

## శ్రీ ఆంజనేయస్వామికి పూజలు
## ధన్వాడలో అన్నదాన కార్యక్రమం



**ధన్వాడ సూర్యన్యూస్:** మండల కేంద్రంలో మంగళవారం నాదు అమావాస్య సందర్భంగా శ్రీ బురుజు గడ్డ ఆంజనేయస్వామికి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాల నిర్వహించారు. భక్తులకు పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్నిదేవాలయం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు ఈ కార్యక్రమంలో జిల్లామత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు నీరటి నర్సింలు నాయుడు ముదిరాజ్. సంద చిన్న నరసింహులు. కందూరు శ్రీనివాసరెడ్డి. సందచిన్న నరసింహులు కందూరు శ్రీనివాస రెడ్డి కేంచ నర్సింలు ఎర్రగడ్డ పల్లి సంజన బిజ్వార్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉలిగేపల్లిలో యువకులకు ఉత్సాహంగా పరుగు పందెం



**మల్దకల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో మంగళవారం దీపావళి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్ పెద్దపల్లి అజయ్ ఆదేశాల మేరకు గ్రామ యువ నాయకులు రవి ఆధ్వర్యంలో విద్యార్థులకు, గ్రామ యువకులకు పరుగు పందెం నిర్వహించారు. ఉలిగేపల్లి గ్రామం నుంచి బిజ్వారం వరకు పరుగు పందెం నిర్వహించారు. ఈరన్నింగ్‌లో గెలుపొందిన వారు మొదటి బహుమతి బి. అనిల్ కుమార్, రవి 2016 రూ, రెండవ బహుమతి బి నవీన్ కుమార్, 1500 వెంకటేష్, మూడవ బహుమతి శివకుమార్, 1000 రూపాయలు శివకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న రాముడు, పెద్ద శీలన్న, తోకమని పెద్ద తిమ్మారెడ్డి, బజ్జీల అంజి, గుర్రాల లక్ష్మన్న, తిమ్మన్న, గ్రామ పెద్దలు, గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి అమావాస్య పూజలు
## అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**ధరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని పెద్దచింతరేవులశ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా అర్చకులు భీంసేన చారి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు శ్రీ ఆంజనేయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆద్య కేశవాచారి ఆధ్వర్యంలో నిర్వహించగా వందలాదిమంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.



# ఉదండాపూర్ భూసేకరణ అక్రమాలు బయటపెడతాం

- జరిగిన అక్రమాలపై మరోసారి ఫిర్యాదు చేస్తాం
- గైరాన్, భూదాన్ భూముల పేరిట కూడా అక్రమాలు
- ప్రస్తుతం 23 మంది అక్రమార్కులకు నోటీసులు
- రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద రూ.3.84 కోట్ల రికవరీకి చర్యలు
- గతంలో ఉన్న రెవెన్యూ అధికారులకు కూడా తాఖీదులు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



**జడ్చర్ల రూరల్, సూర్యన్యూస్:** ఉదండాపూర్ ప్రాజెక్టులో భాగంగా గతంలో చేసిన భూసేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపులో జరిగిన అక్రమాలన్నీ బయటపెట్టి, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చర్యలు తీసుకొనేలా చూస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ అక్రమాలకు సంబంధించి కొంతమందికి ప్రస్తుతం నోటీసులు వచ్చాయని, వారితో పాటుగా భూములు లేకపోయినా గైరాన్, భూదాన్ భూములపై కూడా పరిహారాలు దిగమింగిన వారందరినీ బయటికి లాగుతామని హెచ్చరించారు. ఈ అక్రమాలకు సంబంధించిన బాధితులు, ప్రజలు కూడా తమ వద్ద ఉన్న సమాచారం కూడా తనకు అందించాలని కోరారు. ఉదండాపూర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పరిహారాల చెల్లింపులో భారీ అవినీతి జరిగిందని, అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని తాను గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వానికి ఫిర్యాదు చేసానని మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి గుర్తు చేసారు. అయితే ఉదండాపూర్ భూసేకరణ పరిహారాల చెల్లింపులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, అలా జరిగి ఉంటే అందుకు ఆధారాలు చూపాలంటూ అప్పట్లోనే బీఆర్ఎస్ నాయకులు చెప్పారని తెలిపారు. అయితే ఇదే విషయంగా పోలేపల్లి సర్వే నెంబర్ 554 సర్వే నెంబర్ లో భూములు లేకపోయినా ఎకరానికి రూ.12 లక్షలు చొప్పున అక్రమంగా పరిహారాలు పొందారనే విషయంగా రెవెన్యూ అధికారులు విచారణ చేసి ఈ ఒక్క సర్వే నెంబర్ మీదనే 23 మంది వ్యక్తులు అక్రమంగా రూ.3.84 కోట్ల రుపాయల పరిహారాన్ని దండుకున్నారని గుర్తించారని వెల్లడించారు. ఈ విషయంగా రెవెన్యూ అధికారిణి పద్మజ నిగ్గు తేల్చిన నిజం ఆధారంగా ప్రస్తుతం 23 మందికి నోటీసులు జారీ చేస్తున్నారని, వారు దిగమింగిన కోట్లాది రుపాయల మొత్తాన్ని రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద వసూలు చేయడానికి చర్యలు చేపట్టారని వివరించారు. అయితే ఉదండాపూర్ లో జరిగిన అనేక అక్రమాలలో ఇది ఒకటి మాత్రమేనని, ఇంకా బయటకు రావాల్సిన అక్రమాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ఒకరి పేరిట ఉన్న పట్టా భూముల పరిహారాన్ని మరొకరి ఖాతాలోకి బదిలీ చేయడం, అసలు పట్టాదారులకు మొండి చేయి చూపడం మాత్రమే కాకుండా గైరాన్, భూదాన్ లకు సంబంధించిన భూముల పేరిట కూడా అక్రమార్కులు కోట్లు దండుకున్నారని విమర్శించారు. జరిగిన ఈ అక్రమాలన్నింటినీ బయటకు తీసుకొస్తామని, అక్రమార్కులపై చర్యలు తీసుకొనేలా చూస్తానని ప్రకటించారు. ఈ అక్రమాలన్నీ అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతల అండదండలతో, అప్పుడు పని చేస్తున్న రెవెన్యూ అధికారులే చేసారనే విషయం తన దృష్టికి వచ్చిందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అప్పట్లో జడ్చర్ల తహసీల్దార్‌గా పనిచేసిన లక్ష్మీనారాయణ, ఆర్.ఐ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోనే ఈ అక్రమాలు యధేచ్ఛగా జరిగాయనే ఆరోపణలు కూడా తనకు ప్రజల ద్వారా వచ్చాయని తెలిపారు. పోలేపల్లిలో సర్వే నెంబర్.554 లోజరిగిన అక్రమాలపై 23 మంది ప్రైవేటు వ్యక్తులతో పాటుగా అప్పటి తహసీల్దార్, ఆర్ఐలకు కూడా షోకాజ్ నోటీసులు వచ్చాయని తనకు తెలిసిందన్నారు. కాగా ఉదండాపూర్ భూసేకరణలో అధికారులు, బీఆర్ఎస్ నేతల అక్రమాల కారణంగా నష్టపోయిన బాధితులు, వీటికి సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు కూడా జరిగిన అక్రమాలకు సంబంధించిన వివరాలను తనకు అందించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. తమకు తెలిసిన సమాచారాన్ని క్లుప్తంగా కాగితాలపై రాసి తనకు నేరుగా అందజేయాలని, తాను అందుబాటులో లేకపోతే తన క్యాంపు కార్యాలయంలో ఉండే పీఆర్వోకు నేరుగా లేదా వాట్సాప్ నెంబర్.9392017899 ద్వారా గానీ సమాచారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉదండాపూర్ అక్రమాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని తాను ప్రభుత్వానికి మరోసారి ఫిర్యాదు చేయనున్నట్లు అనిరుధ్ రెడ్డి వివరించారు.

# జోగులాంబ ఆలయంలో దళిత మహిళ పై ఈఓ దీప్తి రెడ్డి వివక్ష..?



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ ఆలయంలో దళిత మహిళ పై ఈఓ దీప్తి రెడ్డి వివక్ష చూయించారు. గత నెల కూరగాయల వేలం కోసం శ్రీలత అనే దళిత మహిళా టెండర్ వేశారు. తక్కువ కోడ్ చేయడంతో ఆలయానికి కూరగాయలు సప్లై చేసేందుకు శ్రీలత అనే దళిత మహిళను ఎంపిక చేశారు. ఇదే విషయంను దేవస్థానం వారు పత్రికకు ప్రకటన కూడా ఇచ్చారు. అయితే నేటిదాకా టెండర్‌వేసిన దళిత మహిళలకు ఆలయ ఈవో దీప్తి రెడ్డి అప్రూవల్ లెటర్ కూడా ఇవ్వలేదు. దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆలయానికి కూరగాయలు సప్లై చేసేందుకు దళిత మహిళలకు అవకాశం కల్పించలేదు. నేటిదాకా డిపాజిట్ డబ్బు కూడా వెనక్కి ఇవ్వలేదు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీ టెండర్ రద్దు చేశాము వేరే టెండర్ వేసామని సమాధానం వినిపిస్తుంది. కట్టిన డబ్బు ఇవ్వకుండా టెండర్ ఎందుకు రద్దు చేశారు సమాధానం కూడా చెప్పకుండా ఉండటానికి కారణం ఏమి అని ప్రశ్నించగా.. మీపై కొందరు అజ్ఞాత వ్యక్తులు ఫిర్యాదు చేశారు మీరు దళిత క్రిస్టియన్ అని చెప్పారు అని సమాధానం వినిపించింది. తాము ఎస్సీ మాదిగని క్రిస్టియన్స్ కాదని సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా చివరికి ఆలయ ఈవో దీప్తి రెడ్డి మీరు మాకు ఒక లెటర్ రాసి ఇవ్వండి నేను హెడ్ ఆఫీస్ కి పంపిస్తాను అంటూ ఉచిత సలహా ఇచ్చింది. ఏమని లెటర్ రాసి ఇవ్వాలి అంటే...? మేము గతంలో చర్చికి వెళ్లి ప్రార్థనలు చేసే వాళ్ళం ఇప్పుడు చర్చికి వెళ్లడం మానివేసాము అని రాసి ఇవ్వండి అంటూ సమాధానం ఇచ్చారు.దీంతో కంగుదిన్న బాధితురాలు ఇదేంటి మేడం మేము ఎప్పుడు చర్చికి వెళ్ళలేదు ఐనా మా సర్టిఫికెట్ మీకు ఇచ్చాము.మా ఇంటికి వచ్చి ఎంక్వయిరీ కూడా చేశారు ఇంకా ఏంటి మాకు ఈ వేధింపులు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దేవస్థానంలో దళితులు టెండర్లు పాల్గొనకూడదా? ఇది ఎక్కడ అన్యాయం.? ఇదే విషయాన్ని సోషల్ మీడియాలో ప్రశ్నించగా, ఈఓ అధికార బలం ఉపయోగించి వారిని సైలెంట్ చేసే ప్రయత్నాలు చేయిస్తుంది. ఏమైనా ఉంటే నాలుగు గోడల మధ్య కూర్చొని మాట్లాడుకుందాం అంతేగాని సోషల్ మీడియాలో పెట్టవద్దంటూ బాధితులను ఈఓ కోరడం గమనార్హం.

# శ్రీ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండ్ల

- పూర్ణకుంభంతో వేదపండితులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు
- శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు

**కె.టి దొడ్డి సూర్య న్యూస్ :** మండలంలోని వెంకటాపురం గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ పాగుంట వెంకటాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు స్వామివారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా హోమం కార్యక్రమంలో పాల్గొని, అదేవిధంగా లక్ష్మీదేవి అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు.





ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (పాగుంటజాతర) ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. జాతరకు వచ్చే వివిధ ప్రాంతాల భక్తులకు, ప్రజలకు అన్ని వసతులను కల్పించాలి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాలు జాతరను విజయవంతంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పూర్తి చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు , మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ జెడ్పిటిసి రాజశేఖర్, ఈవో పురేందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈనెల 25తో ముగియనున్న సర్వే



**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీతో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్‌ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# ఒకే పేరుతో రెండు ఉద్యోగాలు



**నర్వ సూర్య.న్యూస్:** ఒకే పేరుతో రెండు ప్రభుత్వా ఉద్యోగాలు చేస్తున్న సంఘటన నారాయణ పేట్ జిల్లా నర్వ మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా కె లక్ష్మీ భర్త కె కృష్ణయ్య అనే వారు రెండు ఉద్యోగాలు చేస్తున్నారు. 1.రేషన్ డీలర్. 2.ఆశావర్కర్ గా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మా గ్రామంలో ఎందరో చదువుకున్న మహిళలు కాలిగా ఉన్నారని అధికారులు పరిశీలించి ఒకటి తొలగించి మరోకరికి అవకాశం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# హాస్టల్ విద్యార్థులకు దీపావళి సందేశం ఇచ్చిన వార్డెన్ రాంగోపాల్



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా మానవపాడు మండలం షెడ్యూల్ కులాల ప్రభుత్వ బాలల వసతి గృహంలో దీపావళి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్టల్ వార్డెన్ రాంగోపాల్ విద్యార్థులతో మాట్లాడుతూ, "పండుగలు ఆనందంగా జరుపుకోవడం మంచిది, కానీ చదువును దూరం చేయకూడదు. చదువుతోపాటు సాంప్రదాయాల ఆనందాన్ని పంచుకోవడం ద్వారా మన వ్యక్తిత్వం మరింత మెరుగుపడుతుంది. దీపావళి వేళ మీ చదువును మరింత అర్థవంతంగా చేయండి," అని సూచించారు. విద్యార్థులు వార్డెన్ యొక్క ప్రసంగాన్ని ఆసక్తిగా వినారు. పండుగను ఉత్సాహంగా జరుపుకుంటూ చదువులో నిరంతర శ్రద్ధ కొనసాగించాలని నిశ్చయించారు. విద్యార్థులు, హాస్టల్ నిర్వాహకులు వార్డెన్ రాంగోపాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టగలరా...?



**నవాబుపేట్ సూర్య న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 19వ,తేదీన మండల పరిధిలోని ఫతేపూర్ గేట్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని 108సిబ్బంది జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నందున వివరాలేమి తెలియడం లేదని, సదరు వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే 8712659340 మొబైల్ నెంబర్‌కు కాల్ చేయగలరని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

# విధినిర్వహణలో పోలీసులు త్యాగం స్ఫూర్తిదాయకం.

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- ఎస్పీ డాక్టర్ వినీత్
- పేటలో అమరవీరులకు ఘన నివాళి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు.పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ పట్నా యక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 24ి7 పనిచేస్తుం దని, శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సంద ర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఏక్కడ ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే స్పందించి కంట్రోల్ చేయడం జరుగుతుందని చెప్పారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. అమరులైన పోలీసులకు, వారి కుటుంబాల కు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపా రు.అనంతరంఎస్పీ వినీత్ మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈరోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభ ద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటా రాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపు కునే పండగల్ని కూడా త్యజిం చి, ప్రజల కోసం శాంతి భద్రత ల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించ డం మనందరి బాధ్యత అని తెలిపారు.ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల్లో 191 మంది పోలీసులు అమరు లయ్యారనీ తెలిపారు. నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారనీ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు అండగా ఉంటారని తెలిపారు. పోలీస్ ల త్యాగని రతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రియాజ్, డీఎస్పీ ఎన్ లింగయ్య, పరేడ్ కమాండర్ ఆర్ ఐ నరసింహ, సిఐలు శివశంకర్, రామ్ లాల్,రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, ఎస్ ఎం నవీద్, బాలరాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, రమేష్, సునిత, అశోక్ బాబు, ఆర్ ఎస్సై లు శివశంకర్ శిరీష, మద్దయ్య శ్వేత, ఆర్ముడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ లో శాంతినికేతన్ విద్యార్థిని హర్షిత ప్రతిభ

## ప్రిన్సిపాల్ దీపా సేబాస్టియన్



**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఖేలో ఇండియా అస్మిత రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ లీగ్ పోటీల్లో మండల కేంద్రమైన తెలకపల్లి లోని శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థిని హర్షిత ప్రావీణ్యం కనబడుచుతూ కాంస్య పథకాన్ని సాధించింది. మంగళవారం తెల్కపల్లి శాంతినికేతన్ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీపా సెభాస్టియన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి, పాఠశాల యాజమాన్యం సురేందర్ రావు, ఇంద్ర కుమార్, ఉపాధ్యాయ బృందం కిక్ బాక్సింగ్ లో విజేతగా నిలిచిన హర్షితను ఘనంగా సన్మానించారు.ఈ నెల 18న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి అస్మిత కిక్ బాక్సింగ్ పోటిల్లో శాంతినికేతన్ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న హాదేకరి హర్షిత 37 కేజీ ల విభాగంలో పాల్గొని తన సత్తా చాటుతూ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని గెలుపొందింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ నిర్మాణం, మహిళా సాధికారత కోసం క్రీడలను ప్రోత్సహించే ఖేలో భారత్ నీతిలో యువతులకు ప్రత్యేక వేదికైనా ఖేలో ఇండియా అస్మిత రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటిల్లో తమ పాఠశాల విద్యార్థిని మెరుగైన రీతిలో రాణించడం అందరికి స్ఫూర్తి దయాకమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీస్తూ ఆసక్తి ఉన్న క్రీడలు, సాంస్కృతిక రంగాలలో చేయూత అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆత్మరక్షణ క్రీడలైన కరాటే, కిక్ బాక్సింగ్ లు బాలికలకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని, ఆత్మరక్షణ కోసం వీటిలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు.

# మాల వీరేష్... యాక్సిడెంట్ పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలి

### - రాజు మాదిగ (ఐజ) ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు.



**ఐజ సూర్య న్యూస్ :** మాల వీరేష్ మరణం చాలా దురదృష్ట కరం,కుటుంబ పెద్ద కోల్పోవడం తో దిక్కు తోచని స్థితి లో కుటుంబం ఉంది. ఒక ప్రైవేటు స్కూల్ డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నా వీరేష్, అతి చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరం. అతని కుటుంబానికి ప్రభుత్వం మనవియకోణం అలోచించి 10 లక్షలరూపాయలు ఎక్స్ గ్రేసీయా,తో పాటు 3 ఎకరాలు ప్రభుత్వభూమి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి. ఆ దిశ గా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, అధికార పార్టీ అలంపూర్ ఇంచార్జి సంపత్ కుమార్ లు కృషి చెయ్యాలి అని అన్నారు. అలాగే బింగి దొడ్డి నా గర్ దొడ్డి మధ్య మాల వీరేష్ ప్రమాద పరిస్థితు లను, బైక్ నుజ్జు, నుజ్జు అవ్వడం చూస్తే ఏదో అతి వేగంగా ఉద్దేశ్య పూర్వకంగా గుద్ది నట్లుగా అనుమానాలు కలుగు తున్నాయి. ఈ విషయంలో కూడా మాల సామాజిక వర్గం నాయకులు కూడా యాక్సిడెంట్ లేక ఎవరైనా హత్య చేశారా? అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. కావున పోలీస్ అధికారులు ఇట్టి విషయం పై నిష్పక్షపాతంగా వేగవంతం గా విచారణ చేపట్టి వీరేష్ మరణం పై మిస్టరి ని తెల్చాలని కోరుచున్నాము.

## ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం: మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో హరిజన్ డబ్బా నాగరాజు రెండవ కుమారుడు హరిజన్ నవీన్ కుమార్ గత నాలుగు సంవత్సరాల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థి నవీన్ కుమార్ కు మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి భరోసా కల్పించి, వైద్య విద్య పూర్తి అయ్యేంతవరకు ఆర్థికంగా సాయం చేస్తానని మాట ఇచ్చారు.అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం అయ్యే ఖర్చులను మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి ఆర్థిక సాయం చేస్తున్నారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన నవీన్ కుమార్ చదువుల కోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా తండ్రి డబ్బా నాగరాజు కు ఆర్థిక సాయం అందజేశారు.మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఉన్నంతవరకు నిరుపేద విద్యార్థులకు చదువుల కోసం నాకు తోచినంత ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద విద్యార్థికి సహాయం చేసే అవకాశం రావడం పట్ల అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూమ్ కృష్ణారెడ్డి, రాజు, బొజ్జన్న, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు అవసరం



**వెల్దండ సూర్యన్యూస్:** పశువులకు సీజనల్‌పరంగా వచ్చే వ్యాధుల నివారణకు గాలికుంటు టీకాలు అవసరమని. మండల పశు వైద్యాధికారి. శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని. పెద్దాపూర్. లాల్ తండా లలో నీ పశువులకు గాలికుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో. పశు వైద్య సిబ్బంది. నరేష్ రెడ్డి. నరసింహ. పనిందర్ రెడ్డి. శ్రీను. తిరుపతయ్య. గోపాలమిత్రలు. బాలు. మొగులయ్య. సాయిబాబా. విజయేందర్. రైతులు. వీరారెడ్డి. విజేందర్ రెడ్డి. నాగరాజు. సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం నమ్మొద్దు ఎస్సై వెంకటేశ్వర్లు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కొన్ని సోషల్ మీడియా లో వస్తున్న అసత్య ప్రచారం నమ్మొద్దు అని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు."నారాయణపేట మండలం ఎక్లాస్పూర్ గ్రామాల మధ్య పులి సంచరిస్తోంది, ఒకరి పై దాడి చేసింది" అనే తప్పుడు వార్త%శ్రీ% వైరల్ అవుతున్నాయనీ తెలిపారు.ఈ వార్తలో ఎటువంటి నిజం లేదని, ప్రజలు ఇటువంటి నిర్ధారించని సమాచారం నమ్మకూడదని తెలిపారు.ఇలాంటి అసత్య సమాచారాన్ని సోషల్ మీడి యాలో వైరల్ చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చ రించారు. ఏదైనా వాస్తవ సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా ఫారెస్ట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## నూతన మొబైల్ షాప్‌ను ప్రారంభించిన



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** గట్టు మండలం కేంద్రంలోని బల్గెర గ్రామంలో నూతన వీర మొబైల్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు హాజరై, రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడు ని షాప్ యజమాని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా, ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్, శ్రీరాములు ,నాగరాజు, సామెలు, రజిని బాబు,చిన్న యాదవ్,రాజ్ గోపాల్, లోకేష్, నరసింహులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో ఐజ పట్టణానికి చెందిన యువకుడు మృతి



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు మాలపేట కాలనీకి చెందిన మాల వీరేష్ (28) తండ్రి మాల ముక్కెరన్న సోమవారం రాత్రి సుమారు 6 గంటల 30 నిమిషాల సమయంలో నాగర్ దొడ్డి మరియు బింగీ దొడ్డి మార్గ మధ్యలో టీవీఎస్ రైడర్ బైక్ పై వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మాల వీరేష్ మృతిచెందారు. ఈ ఘటనతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. ఈ ఘటనలు ఖండించిన పలు ప్రజాసంఘాల నాయకులు ఘటనపై అనుమానాలు పూర్తి విచారణ జరిపి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబానికి అప్పగించారు. తోటి డ్రైవర్ కు ఘన నివాళులు తెలిపిన ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లు రోడ్డు ప్రమాదంలో మరణించిన మాల వీరేసు మరణ వార్త తెలుసుకున్న ఐజ ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లు పాఠశాలలకు వృత్తికి వెళ్లకుండా తోటి డ్రైవర్ మరణించడంతో అయిజ అంబేద్కర్ చౌక్ నందు ఘన నివాళి తెలుపుతూ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## పిడుగు పడి వ్యక్తీ మృతి



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం ముండ్లదీన్నె గ్రామానికి చెందిన కుర్వ మద్దిలేటి(42) పొలము పనులు చేసుకుంటుండగా అకస్మాత్తుగా వచ్చిన వర్షానికి పిడుగు పడి అక్కడికక్కడే మృతి మృతుడికి భార్య, కుమారుడు కూతురు కలరు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## ఘనంగా దీపావళి వేడుకలు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** దీపావళి పర్వదినాన్ని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఆది, సోమవారాలలో మహిళలు, వ్యాపారస్తులు ప్రత్యేకంగా లక్ష్మిదేవి పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో మహిళలు వాకిళ్లముందు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వేలిగించి రకరకాల రంగుళ క్రాకర్లు,పటాసులు కాల్చి,ఆనందోత్సాహాల మధ్య పండగను సందడిగా జరుపుకున్నారు.

## మండలంలో ఘనంగా దీపావళి వేడుకలు

**మహమ్మదాబాద్ సూర్యన్యూస్:** మండలాలలో దీపావళి సందడి నెలకొంది. గ్రామాలలో వివిధ వ్యాపారస్తులు లాభాలు అధికంగా రావాలంటూ లక్ష్మి దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఈసందర్భంగా ఈ దీపావళి తమ జీవితంలో వెలుగులు నింపాలని కోరుకుంటారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద అందరు కలిసి టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో చెలరేగిన మంటలు

### - మంటలను అదుపులోకి తెచ్చిన జిల్లా అగ్నిమాపక దళం





**నవాబుపేట్ సూర్య న్యూస్:** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగిన ఘటన మండల పరిధిలోని కామారంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో గల పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేసే అల్లం తోట గుంత దగ్గర ఏర్పాటుచేసిన ట్రాన్స్ ఫార్మర్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడం జరిగింది. గ్రామస్తులు అగ్నిమాపక దళంకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన జిల్లా అగ్నిమాపక దళం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి నష్టం వాటిల్లకుండా మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగింది.కాగా ఈ విషయంపై విద్యుత్ ఏఈ సంతోష్ కుమార్ ను వివరణ కోరగా,అనివార్య కారణాలవల్ల ట్రాన్స్‌ఫార్మర్‌లోని నూనె బయటికి రావడంతో మంటలు చెలరేగడం జరిగిందని.త్వరలోనే తగిన చర్యలు చేపడతామని ఆయన అన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి:

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

### - ఈనెల 25తో ముగియనున్న సర్వే

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telan-gana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఈ ప్రకటనలో తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**మద్దూరు సూర్య న్యూస్ :** కొత్తపల్లి మండల%శీ%లోని అల్లిపుర్ గ్రామానికి చెందిన మాధవ రెడ్డి అనే వ్యక్తి 2016 సంవత్సరంలో ప్రమాదవశాత్తు కాలు కోల్పోవడంతో గ్రామ మాజి సర్పంచ్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి 4 లక్షల రూపాయల చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ చెక్కును కొడంగల్ కాంగ్రెస్ ఇంచార్జి తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి మాధవరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ బి ఎడ్ ఫలితాలు విడుదల



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** మంగళవారము పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఇంటిగ్రేటెడ్ బి.ఎడ్ 7 వ సెమిస్టర్, ఫామ్ డి 2,3,4,5 సంవత్సరముల, బిపిఎడ్ 4 వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ఎ ా ల వ ు ా ం ు ు వి శ్వ వి ద్యా ల య ు ం ఉపకులపతి ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్, రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం పి రమేష్ బాబు విడుదల చేశారు. ఇంటిగ్రేటెడ్ బి.ఎడ్ 7 వ సెమిస్టర్ 85%, ఫామ్ డి 2,3,4,5 సంవత్సరముల 78%, బిపిఎడ్ 4 వ సెమిస్టర్ 82% ఉత్తీర్ణులయ్యారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ,డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ డాక్టర్ ఎన్. చంద్ర కిరణ్ ,అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శాంతి ప్రియ, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సురేష్ పాల్గొన్నారు.

## ఆర్చరీ పోటీల్లో పీయూ సత్తా చాటాలి- వీసీ ప్రో శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పీయూ సూర్య న్యూస్ :** సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఆర్చరీ పురుషుల టీం గురుకాసి యూనివర్సిటీ పంజాబ్ జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు మంగళవారం పంజాబ్ కు పాలమూరు యూనివర్సిటీ టీం బయలుదేరిందని పియూ పిడి డా వై శ్రీవాసులు ఓ ప్రకటనలో తెలిపారు.టోర్నమెంటు అక్టోబర్ 24 నుండి నవంబర్ ఒకటో తారీకు వరకు జరుగు పోటీలలో పాల్గొంటారు .ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందించి పాలమూరు యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతలను దేశవ్యాప్తంగా వినిపించేలా పథకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రమేష్ బాబు, డాక్టర్ కిషోర్ ,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు ,క్రీడాకారులు ఎన్ విష్ణువర్ధన్, ఆర్ రవికుమార్, కే జగదీష్, బి ఓం ప్రకాష్ ,కే ఆనందు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల స్మారక దినం

## - పోలీస్ మైదానంలో స్మృతి పీరియడ్ ర్యాలీ
## - నివాళులు అర్పించిన జోగులాంబ ఏడో జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్





**పాలమూరు మేజర్ న్యూస్:** పోలీసు అమరవీరుల స్మారక దినాన్ని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ ప్రధాన కార్యాలయం సమీపంలోని కవాతు మైదానంలో ఘనంగా స్మృతి పరేడ్, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ జోన్ 7 డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిఐజి) శ్రీ ఎల్.ఎస్. చౌహాన్, ఎస్పీ .డి. జానకి పోలీస్ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను ఎస్పీ డి. జానకి చదివి వినిపించారు. ఏడవ జూన్ జోగులాంబ గద్వాల డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ, "పోలీసు శాఖలో సేవచేస్తూ ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు దేశానికి అందించిన అత్యున్నత సేవలను వివరించారు. అమరవీరుల త్యాగాలను, సేవలను ప్రతిదినం గుర్తుచేసుకుంటూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులని కలిసి ధైర్యం చెప్పారు. జెండా ఊపి పోలీస్ శాఖ ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి ఓల్డ్ బస్టాండ్ క్లాక్ టవర్ చౌరస్తా, రామ్ మందిర్ చౌరస్తా, గ్రంథాలయం మీదుగా పరదేశి నాయుడు సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. పరదేశి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడ రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను స్మరించారు. అనంతరం "అమరవీరులు అమర రహే", "జై జవాన్ %–% జై పోలీస్" వంటి నినాదాలతో ర్యాలీ ముగిసింది.కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఎ.ఆర్. అదనపు ఎస్పీ సురేష్ కుమార్, జైల్ సూపరింటెండెంట్ వెంకటేశం, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, ఎ.ఓ. రుక్మిణి భాయి, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు సీనియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించండి : ఎస్సై వెంకటేశ్వర గౌడ్



**లింగాల, సూర్య న్యూస్:** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని లింగాలఎస్సై వెంకటేశ్వర గౌడ్ ప్రజలకు సూచించారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని శాయిన్ పేట గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకొని ఎంతోమంది బ్యాంకు అకౌంట్లో నుండి డబ్బులు పోగొట్టుకొని ఇబ్బంది పడుతున్న సంఘటనలు చాలా జరుగుతున్నాయని కాబట్టి ప్రజల అప్రమత్తంగా ఉండి మోసానికి గురికావద్దని కోరుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో వాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ గిఫ్టులు వచ్చాయని ఈమెయిల్ మెసేజ్ లకు స్పందించరాదని ఆశ పడితే మోసపోతారు జాగ్రత్తన్నారు. తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో దీపక్ రెడ్డి విజయం సాధిస్తారు

### - ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ర్యాలీలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఘనవిజయం సాధిస్తారని దిమ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో సమాధానం చెబుతారని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి కోసం పునాదులు వేస్తూ ప్రపంచ అగ్ర దేశాల సరసన భారతదేశాన్ని నిలిపారని జూబ్లీహిల్స్ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధిని చూసి బిజెపికి ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులుగా బీసీలనే నియమించాలి

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ డిమాండ్



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బీసీలను నియమించాలని, అప్పుడే రాహుల్ గాంధీ సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతున్న దానికి ప్రతిఫలం దక్కినట్లు అవుతుందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వనపర్తి , నాగర్‌కర్నూల్ జిల్లా మినహా మూడు జిల్లాలకు డిసిసి అధ్యక్షులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు .మరోసారి అభిప్రాయ సేకరణ అని, కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ఎవరైతే పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తారో వారిని డీసీసీ అధ్యక్షులుగా నియమిస్తామని పరిశీలకులు చెప్తూ ముందుకు వెళ్లడాన్ని గమనిస్తే మరోసారి బీసీలను అన్యాయానికి గురిచేసే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న అధ్యక్షుల్లో మహబూబ్ నగర్ నుంచి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉంటూ అధ్యక్ష బాధ్యతలలో కొనసాగుతూ ఉన్నారు .వీరి స్థానాలలో చాలా ఏళ్లుగా పార్టీ కొరకు కష్టపడ్డ బీసీ నాయకులు చాలామంది ఉన్నారు.కాబట్టి వారికి అవకాశం కల్పించి మిగతా మూడు జిల్లాలకు కూడా బీసీలను నియమించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలతోపాటు విద్య, ఉద్యోగాలలో కల్పిస్తామని ఎన్నికల హామీ ఇచ్చి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కనీసం డిసిసి అధ్యక్ష బాధ్యతలు బీసీలకు కేటాయించి బీసీల నుంచి ఆగ్రహానికి గురి కాకుండా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అయిన బీసీల అభిమానాన్ని చేరగొనే విధంగా ముందుకు వెళ్తే బాగుంటుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70 శాతం పైగా ఉన్న బీసీలను దృష్టిలో పెట్టుకొని ఐదు జిల్లాలకు డీసీసీ అధ్యక్షులుగా బీసీలనే నియమించాలి అని ఆయన కోరారు.

## తుఫాను ప్రభావంతో రైతులకు ఇబ్బందులు



**ఉండవెల్లి సూర్యన్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను ప్రభావం వల్ల వర్షాలు కురవడంతో రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం వర్షాలు కురవడంతో పెరికేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అరుకాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయానికి వర్షాలు కురవడంతో రైతులు తుఫాను ప్రభావం వల నిరీక్షణతో ఉన్నారు 2025 సంవత్సరంలో భారీ వర్షాలు పడడంతో పంటల దిగుబడులు దగ్గర రైతులకు నష్టాలు ఏర్పడ్డాయి. వర్ష కాల ప్రభావం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్ని వేసిన పంటలు చేతికి రాక వేసిన పంటలు చేతికి రాక నష్టాలపాలవుతున్నారు. అక్టోబర్ నెలలో కూడా వర్షాలు కురవడం వల్ల మొక్కజొన్న పత్తి ఉల్లిగడ్డ వంటి పంటలు వర్షాలకు దెబ్బతిని నష్టాలపాలవారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్లో ప్రభుత్వ నేరుగా కొనుగోలు జరిగేటట్లు చూడాలని రైతులు కోరుతున్నారు.

## సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు



**వెల్దండ. సూర్య న్యూస్ :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో. మండల పరిధిలోని. సిలోని భాయి తండా కు. వెళ్లే రోడ్డు. వంతెన పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో తాండావాసులు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్. మనీలా సంజీవ్ యాదవ్ ల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మంగళవారం ఆయన వెంటనే స్పందించి. సొంత డబ్బులతో రోడ్డు. వంతెన మరమ్మత్తులు. చేయించారు. అదేవిధంగా తాండాలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండడంతో 25 కె.వి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. దీంతో తాండవాసులు. రమేష్ నాయక్. మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర వ్రతం



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలాక్షేత్రం హరిహారాదులకు కొలువైన మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని శివాలయంలో మంగళవారం శ్రీ కేదారేశ్వర వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు రమేష్ కేదారేశ్వర స్వామి వ్రతాన్ని చదివి వినిపించారు. అనంతరం స్వామి వారికి పూజలు అభిషేకాలు మంగళహారతులు నిర్వహించారు. పార్వతీదేవి తన భర్త అయిన ఈశ్వరుడిని ఎలా ప్రసన్నం చేసుకున్నదో ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో శ్రీశేష దాసుల వంశీయులు ధీరేంద్ర దాస్ శశాంకదాస్ పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు రవి భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు మరియు ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రతాపరెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎంపియుపిఎస్ చిన్నపాడు పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థుల ప్రగతిని, విద్యార్థుల హాజరు మరియు ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేయడం జరిగింది. మండలకేంద్రంలోనీ కేజీబీవీ పాఠశాలను ఆన్లైన్ మానిటరింగ్‌లోభాగంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాప రెడ్డి సందర్శించడం జరిగింది. ముఖ్యముగా పాఠశాల సమయమునకు ఉపాధ్యాయులు అందరూ ప్రార్థనకు హాజరు కావాలి అని, అలాగే మధ్యలో బడి మానివేసిన వారిని లాంగ్ ఆబ్సెంట్ విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, తెలియజేయడమైనది. అలాగే ఎస్ఏ 1 పరీక్షలను షెడ్యూల్డ్ ప్రకారం నిర్వహించాలని, తెలియజేయడం జరిగింది. ఈ తనిఖీ సందర్శనలో ప్రతాపరెడ్డితో పాటు సిఆర్పి నర్సింలు పాల్గొనడం జరిగింది.

## ఎంపీటీసీ అభ్యర్థిగా జమ్మన్న (శ్యాం)



**మల్దకల్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ జమ్మన్న (శ్యాం) వచ్చే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీ చేయబోతున్నట్లు మీడియాకు తెలిపారు. ఎంపిటిసి నిధుల ద్వారా అమరవాయి గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. గత వారం రోజుల నుండి ఆయన సన్నిహితులు శ్రేయోభిలాషుల కోరిక మేరకు అమరవాయి గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలవబోతున్నట్లు ఆయన తెలిపారు.

## ఈదుల గాలితో జాతీయ రహదారికి అడ్డంగా పడిన భారీచెట్లు రోడ్డు పక్కకు నెట్టేసిన మరికల్ పోలీస్ బృందం



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రధాన జాతీయ రహదారిపై ఈదురు గాలిలతో కూడిన భారీ వర్షానికి పెద్ద చింతకుంట గ్రామ స్టేజి వద్ద రోడ్డుపై పెద్ద చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడినవి ఈ సమాచారం తెలుసుకున్న మరికల్ పోలీసులు 2 వ ఎస్సై మహేశ్వరి ఆధ్వర్యంలో తక్షణమే అక్కడకి చేరుకొని రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తమ పోలీస్ సిబ్బంది సహాయంతో తొలగించి రహదారిని క్లియర్ చేశారు. వాహనదారులు ప్రయాణికులు ఆ సమయంలో లేనందున ఎలాంటి ప్రమాదం జరగలేదు ప్రజలు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించి ప్రయాణించాలని మరికల్ 2 వ ఎస్సై మహేశ్వరి తెలిపారు. ఏఎస్ఐ మసూద్.పి సీ లు రజిత.శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పరిశీలన



**మద్దూరు సూర్య న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని మన్నాపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన కొత్తపల్లి ఎంపీడీవో కృష్ణారావు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రత్యేక నిర్మిస్తున్న ఇల్లు నిర్మాణాల్లో పునాది వరకు సంక్షిప్తంగా నిర్మించిన లబ్ధిదారులకు బేస్మెంట్ క్యాప్చర్ పరిశీలించి లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో వేయబడునని హౌసింగ్ ఏఈ శాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** జడ్చర్లలో అక్టోబర్ 19న నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పెబ్బేరుకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించినట్టు కరాటే కోచ్ శ్రీనివాసులు సోమవారం విలేకరులకు తెలిపారు.జడ్చర్లలో సెకండ్ నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు.ఇందులో పెబ్బేరుకు చెందిన సుమన్ ఫోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని గెలుపొందారు.వీరిలో బాలికల కథస్ విభాగంలో మానస,జాహ్నవి,జనని గెలుపొందారు.సీనియర్ బాలికల వెపన్స్ విభాగంలో మేఘన,జోషిక,వేదవతి గెలుపొందారు.మరియు బాలుర స్పారింగ్ విభాగంలో ట్వింకిల్ రెడ్డి,ధనుష్ గెలుపొందారని. మరియు రన్నర్ కప్పును ధనుష్ కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం
### ఎస్సై వెంకటేశ్వర గౌడ్



**లింగాల,సూర్య న్యూస్:** దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని ఎస్సై వెంకటేశ్వర గౌడ్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని లింగాలలో జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల చిత్రపటాలకు ఎస్సై వెంకటేశ్వర గౌడ్ నేతృత్వంలోని పోలీసులు పుష్పాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రాణ త్యాగం చేసి అమరులైన వెన్నుదన్నుగా ఉండాలని సూచించారు. సమాజ సేవతోపాటు శాంతిభద్రతల పరిరక్షణలో ముందుండే పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తోడ్పాటు అందించాలని అప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు.

# అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి...
### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్..





**వనపర్తి క్రైమ్ సూర్య న్యూస్ :** దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గౌరవ వందనం స్వీకరించి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు మరియు అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎస్పీ గారు అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. 1959 అక్టోబర్ 21వ తేదీన %జ్వాఖీ% ఎస్సై, కరమ్ సింగ్ నాయకత్వం లోని భారత జవాన్లు ఈశాన్య లడక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో 10 మంది భారత జవాన్లు వీరమరణం పొందారని, వీరి ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ ఫ్లాగ్ డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తామరగి మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికీ జోహారులు. అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణయ్య,, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మరియు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే డి.ఎస్.పి సుధీర్ రెడ్డికి సన్మానం చేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు



**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** వనపర్తి పట్టణ కేంద్రంలోనిబిజెపి నాయకుడు సబిరెడ్డి సుధీర్ రెడ్డి ఇటీవల జరిగిన గ్రూప్ వన్ పరీక్షల్లో డి.ఎస్.పిగా సెలక్షన్ అయినారు వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితానికి వచ్చిన తరువాత సామాజిక ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని కోరారు సుధీర్ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇటు కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు వనపర్తి పట్ట నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్ ప్రధాన కార్యదర్శి బెక్కం నాగరాజు,అదేవిధంగా ముఖ్యఅతిథులుగా వనపర్తి జిల్లా అశ్విని రమేష్, గౌరవ అధ్యక్షుడు మాదాపూర్ కృష్ణ, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట నాగరాజు, వనపర్తి పట్టణ మాజీ మణిగిల్ల వెంకటరమణ, వనపర్తి మాజీ అధ్యక్షుడు మహాలంక బాలస్వామి, వనపర్తి పట్టణ ఉపాధ్యక్షుడు బలిజపల్లి గోపాల్, చుక్కల భాస్కర్, సింగోటం వెంకటేష్, వనపర్తి ప్రచార కార్యదర్శి విజయ్, దొడ్ల బాబు, ఎత్తం గిరి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఉమ్మడి ఇటిక్యాల మరియు ఎర్రవల్లి మండలాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసిన చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో కంప్యూటర్లు మంజూరు అయినప్పటికీ తరగతులు నిర్వహించకపోవడం పై కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలతను ప్రశ్నించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీలలో విద్యార్థినులకు కంప్యూటర్ తరగతులు నిరంతరంగా నిర్వహించాలని, ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి హంపయ్య కు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సెక్టోరియల్ అధికారి హంపయ్య, మండల విద్యాధికారి అమీర్ పాషా మార్గదర్శకత్వంలో,ఎర్రవల్లి మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్, మరియు సిఆర్పి సహకారంతో కంప్యూటర్లను ఇన్స్టాల్ చేసి విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలత, అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాటమయ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మంత్రులకు, టి పిసిసి అధ్యక్షుడికి ఆహ్వానం



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ట, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మల గౌడ కుల దేవతలు విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవం ఈ నెల 24 వ తేదిన మహబూబ్ నగర్ నగరంలోని దేవుని గుట్ట పైన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసం లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, కుమార్ గౌడ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) సురమాంబ శిలా విగ్రహ స్థిర ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవానికి హాజరవుతామని వారు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ఇతర ముఖ్య నాయకులను ఆహ్వానించారు.

# అదును చూసి మట్టి అక్రమ తవ్వకాలు

## - సెలవు రోజులే లక్ష్యంగా తవ్వేస్తున్న మట్టి మాఫియా



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం తనగల గ్రామ శివారులో గల గట్టునుండి మరియు మండల కేంద్రమైన వడ్డేపల్లి గట్టునుండి మట్టి మాఫియా అడ్డు అదుపు లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది. మట్టి అక్రమ తవ్వకాలతో రూ. లక్షల్లో దండుకుంటున్నారు. అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజు వేల రూపాయలు విలువైన మట్టి రవాణా జరుగుతుంది. ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులను దోపిడీకి గురి చేస్తున్నారు. నూతన గృహ నిర్మాణాలకు ఈ మట్టిని ఉపయోగిస్తుంటారు, వారి అవసరాలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర డబ్బులు దండుకుంటున్నారు. ఒక ట్రిప్పుకు రూ 700 నుండి రూ ?1000 వరకు వసూలు చేస్తున్నారు ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుడంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ. లక్షల విలువైన మట్టిని దొంగతనంగా తరలిస్తున్నారు. దీంతో మట్టిని అక్రమంగా తరలించే అక్రమార్కులకు బ్రేకులు వేసే వారే కనిపించడం లేదు. మట్టి తవ్వకాలు మాత్రం బహిరంగంగా జరుగుతున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒకవేళ ఏవైనా ఫిర్యాదులు వస్తే ఒకటి రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి ఫైన్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. దానికి తోడు ఎన్నికలవేళ కావడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రెవెన్యూ అధికారులు ఎన్నికలు కాగానే తాము ఎలాగో బదిలీ అవుతాము, కాబట్టి ఈ సమయంలో ఇటువంటి పంచాయతీలు మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు . తమకు ఎన్నికల విధులు ఉన్నాయంటూ ఫిర్యాదులను దాటేస్తున్నారు. అదే అదనుగా మట్టి మాఫియా రెచ్చిపోయి విచ్చలవిడిగా మట్టిని అక్రమంగా తవ్వుతూ అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. నియంత్రణ లేని మట్టి ట్రాక్టర్ల అతివేగం మట్టి అక్రమ రవాణా చేసే ట్రాక్టర్ల వేగానికి ఇతర వాహనాదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు వేయాలనే అత్యుత్సాహంతో అత్యంత వేగంగా ట్రాక్టర్లను నడుపుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరుగుతాయని ఆరోపణలు ఆందోళన వ్యక్తం అవుతుంది. మట్టి రవాణా చేసే పలు ట్రాక్టర్లకు కనీసం సరైన డాక్యుమెంట్స్ లేవనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు కూడా లేకపోవడంతో ప్రమాద సమయంలో భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఫిట్నెస్ లేని వాహనాలను కూడా మట్టి రవాణాకు వినియోగిస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఫిట్నెస్ లేని వాహనాలు వారి డ్రైవింగ్ లైసెన్సులను సరిచూసి వారి దగ్గర సరైన పత్రాలు లేనియెడల వారి పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వారిని పట్టించుకోకపోవడం వెనక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొత్తంగా ఇటు అధికారులు అటు రాజకీయ నాయకుల అండదండల నేపథ్యంలో అక్రమ మట్టి వ్యాపారం భారీ స్థాయిలో కొనసాగుతుందని ఆరోపణలు లేకపోలేదు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీరు అందించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఇబ్బంది కాకుండా త్రాగు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిమున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని వి.సి.కాన్ఫరెన్స్‌హాల్‌లో నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, టి.ఎస్.ఎస్. పి.డి.సి.ఎల్ ఎస్. ఈ తో సమావేశం నిర్వహించి మహబూబ్ నగర్ లో త్రాగు నీటి సరఫరా పై సమీక్షించారు. త్రాగు నీరు సరఫరా పైపు లైన్ లు పగిలి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, విద్యుత్ సరఫరా లో సమస్య త్రాగు నీటి సరఫరాలో అంతరాయం తదితర విష యాలపై కలెక్టర్ చర్చించారు. ప్రజలకు త్రాగు నీటిసరఫరాలో ఇబ్బందులు లేకుండా మున్సి పల్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ సరఫ రాలో సమస్యలు లేకుండా ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్. ఈచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ డి.ఈ., ఏ.ఈలు ప్రతిరోజు త్రాగునీటి సరఫరాపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఎస్.ఈ.జగన్మోహన్, ఈ.ఈ.(గ్రిడ్) శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్.ఈ.రమేష్, మున్సిపల్ డి.ఈ.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ నియోజకవర్గ మున్సిపాలిటీలకు నిధుల కేటాయింపు

## - డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క చేతుల మీదుగా 45 కోట్ల నిధుల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలకు 45 కోట్ల నిధులు మంజూరు. అయిజ, వడ్డేపల్లి, అలంపూరు మున్సిపాలిటీలకు.. గాను ఒక్కొక్క మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులు.. అభివృద్ధి పనులకు హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతులమీదుగా... ప్రొసీడింగ్ పత్రాలను అందుకున్న ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అలంపూర్ మున్సిపాలిటీకి కేటాయించిన 15 కోట్ల అభివృద్ధి నిధుల ప్రొసీడింగ్ పత్రాలను తెలంగాణ రాష్ట్ర టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఇస్మాయిల్ కు ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఇస్మాయిల్, మహేష్ గౌడ్ వెంట ఉన్నారు.

# చిన్ననీటి పారుదల శాఖ భవనం కూల్చివేత : పరిశీలించిన కమిషనర్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న పురాతన చిన్న నీటి పారుదల శాఖ భవనాన్ని మంగళవారం మున్సిపల్ అధికారులు జేసీబీ సహాయంతో కూల్చి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ షేక్, ఏఈ షబ్బీర్ హమ్మద్,లు పరిశీలించారు. నూతన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కు ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయని, రెండు కోట్ల నిధుతో త్వరలో ఎమ్మెల్యేచే భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఆయన వెంట ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

## -కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ విజన్ - 2047" అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25వ తేదీ వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, క్యూఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు.

# జిల్లా కేంద్రంలోని పోలీస్ అమరవీరుల సంస్మరణ" దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ అమరవీరుల సంస్మరణ" దినోత్సవంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం చట్టాన్ని అమలు చేస్తూ సమాజాన్ని సక్రమార్గంలో పెడుతున్న పోలీసులే అని అన్నారు, పోలీసు వృత్తి అనేక వత్తిడులతో కూడుకున్నదని పోలీసులు తమ వృత్తి ధర్మం కోసం కోసం కుటుంబాలను కూడా లెక్కచేయకుండా పనిచేస్తున్నారని కొనియాడారు, పోలీసులు కొందరు కర్తవ్యం నిర్వహణలో తమ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అలాంటి వారి త్యాగాలు గొప్పవాని వారి కుటుంబాలను సరైన రీతిలో ఆదరించడం గౌరవించడం మన విధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# నేడు పేట చెరువులో చేప పిల్లల పంపిణీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువ వంద శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీ బుధవారం చేయనున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయ ణపేట శాసనస భ్యురాలు డాక్టర్ చిట్టెం వర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 11:00 గంటలకు కొండా రెడ్డి పల్లి చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఉంటుందని నందు ఉంటుంది, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మత్స్య కారులు పాల్గొనాలని కోరారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కొకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757